కథ

# పూజారిగారి కోడలు

గూడు ట్టిన ఒంటెద్దు బండి వచ్చి గుమ్మంలో ఆగడంతో, అందరికీ 'వెళ్ళొస్తా' ) చెప్పి, అడుగు బయటపెట్టింది సువర్చల.

''ఇదుగో..నేను చెప్పింది గుర్తుం ! వెళ్ళీ వెళ్ళగానే మీ ఆయన్ని నాంతాడు చేయించమని అ ుగు!'' కూతుర్ని సాగనంపుతూ అంది తల్లి.

''ఏమోనమ్మా! అడగడానికి నాక భయంగా వుంది'' నసిగింది సువర్చల.

''పెళ్లయి పదేళ్ళయింది. ఏకు వుస్తె ఏకు రంతో ఎన్నాళ్ళని వుంటావు? మరేం ఫర్వాలేదు. అడుగు..ఏదైనా అంటే దే డీ మాన్యం తాలూకు పదెకరాల కొబ్బరితోట మీద వచ్చే శిస్తు ఏమైపోతో ని నిలదీసి అడుగు! పైగా మీ దేవుడు నీకంటే హీనంగా ఉన్నాడు నగలూ శేలూ లేక. అదీకాక గుళ్ళో పూజాసామాగ్రి కూడా రాగిదే. మీవాళ్ళ మెతకతనం చూసి అంతా ఆ ధర్మకర్తే గుటుక్కుమనిపించేస్తున్నాడు! ఆ సంగతి కూడా గుర్తుచెయ్యి. ఏవిటో! వెనకటికి నీబోటిదే, రామాయణం అంతా విని రాముడికి సీతేమౌతుందీ? అనడిగిందిట! వెధవ సంత..నిన్నట్నుంచీ నెత్తీ నోరూ కొట్టుకుని మొత్తుకుంటున్నాను. అయినా మళ్ళీ మొదటికే ఒస్తివి!'' ఒకింత విసుగ్గానూ మందలింపు నూ అందావిడ.

''సరేనమ్మా! నీ మాట నేనెప్పుడయినా ందన్నానా! అలాగే అడుగుతాన్లే!'' సర్దిచెప్పింది సువర్చల.

''ఇదుగో! అసలంటూ మీ ఆయన పూనుక ంటే చాలు..పదీ పరకా అవసరమయితే నాన్నగారు సర్దుతార్లే! అలా అని కు ి అతన్తో చెప్పు!'' హెచ్చరింపుగా అందావిడ.

సరే అన్నట్టు తలూపి ముక్కాలి పీటమీంచి ండిలోకి ఎక్కింది సువర్చల.

''నేను చెప్పింది మర్చిపోకేం! శ్రావణ శ వారం నాటికి టాపు నేనే కొంటాన్లే. మళ్ళీ మీ ఆయన్ని ఇబ్బంది పెట్టక!' ఖరిసారిగా గుర్తుచేసి బండి దగ్గరున్న ముక్కాలి పీట అందుకుంది తల్లి.

బండి కదిలింది. తల్లీ, తన ఇల్లు కనుమ గయ్యేవరకూ చూసి... ఆ తర్వాత గాఢంగా నిట్టూర్చింది సువర్చల.

''నిజమే! తల్లి చెప్పినదాంట్లో మాత్రం తప్పే ఉందీ? మెళ్లోకి నాంతాడు చేయించుకోమంది కానీ మొగుణ్ణి కొంగున వ ేసుకోమన్లేదు కదా! అసలయినా పచ్చగా ధగధగలాడుతూ మెళ్లో బం గపు నాంతాడుంటే ఆ కళే వేరు. దేనికయినా పెట్టిపుట్టాలి'' మనసులోన అనుకుంటూ అసంతృప్తిగా నిట్టూర్చింది సువర్చల.

అలా అనుకుంటూంటే ఆమె చెయ్యి అప్రయ త్నంగా మెళ్ళో ఉన్న పసుపు తాడు మీద పడింది. ఆమెకీ ఎప్పట్నుంచో బంగ పు నాంతాడు చేయించుకోవాలని కోరిక. ఎన్నాళ్ళు.. ఎన్నేళ్ళు గడిచినా అడ ాగే ఉండిపోతోంది. అయితే మాత్రం ఏం చెయ్యగలదు? కుటుంబ పరిస్థితు పూర్తిగా తెలిసింది కనుక ఏ రోజూ సాహసించి తన కోరికను భర్తముందు ె లేదు.

అయితే ప్రస్తుతం తల్లిమాటలు ఆమెలో రగుల్తున్న అగ్నికి ఆజ్యంలా తోడయి, ఆమెలోని అసంతృప్తి అగ్నిపర్వతాన్ని 'ఫెటిల్లున' పగిలేలా చేశాయి. ఎన్నాళ్ళాగినా ఈ పరిస్థితులు ఇలాగే ఉంటాయి. ఏది ఏమైనా తనకనవసరం. ముందు తన కోరిక తీర్చుకోవాలి అన్న నిర్ణయానికి ఆమె వచ్చేలా చేశాయి. ఆ ఉడుకులోనే ఇల్లు చేరుకుంది సువర్చల.

★ ★ ★

'ధబ్బు'మంటూ ఇత్తడి బిందె నేలమీద పడ్డ చప్పుడు కావడంతో ధ్యాసభంగమైనట్టుగా కళ్ళు తెరిచాడు జపం చేసుకుంటున్న వరదాచార్యులు. అతను అనుకుంటున్నట్టు ఇత్తడి బిందె నేలమీద పడలేదు. పడినట్టుగా పెట్టబడింది. ఆ పెట్టింది అతడి భార్య సువర్చల.

ఆ ప్రహసనం అక్కడితో ఆగలేదు. గిన్నెలూ చెంబులూ ఎగిరిపడేదాకా వచ్చింది. జరుగుతున్న చర్యల్నిబట్టి ఆమెకెందుకో కోపం వచ్చిందని గ్రహించాడు వరదాచార్యులు. కానీ జపం మధ్యలో మాట్లాడకూడదు కనుక అప్పటికి ఊరుకున్నాడు. అయినా..పుట్టింటి నుంచి వచ్చిన ప్రతీసారీ ఆమె ప్రవర్తన అలాగే ఉంటుంది. కనుక అతను దాన్నంతగా పట్టించుకోలేదు.

క్రమంగా రాత్రయింది. పదిగంటల వేళ పని ముగించుకుని పక్కజేరింది సువర్చల. ఆమెకోసమే ఎదురుచూస్తున్న వరదాచార్యులు..పక్కకొచ్చిన భార్యని అక్కున చేర్చుకోబోయాడు. ఆ విధంగా..ప్రేమతో ఆమె అలకకి కారణం తెలుసుకోవాలన్నది అతని ఆలోచన.

మీదపడ్డ భర్తచేతిని విసిరికొట్టింది సువర్చల. ఆ విధంగా ఆమె తన కోపాన్ని ప్రదర్శించింది.

''ఏమైంది సువర్చలా?'' అనునయంగా అడిగాడు.

ఆమె మాట్లాడలేదు. విసిరికొట్టడం అలకకి సూచనయితే, మౌనం దానికి పరాకాష్ఠ.

''నీకెందుకో కోపం వచ్చినట్టుంది'' మళ్ళీ తనే అన్నాడు.

ఆమె పెదవి కదపలేదు.

''చెప్పు సువర్చలా..ఏం జరిగింది?'' మంచం మీంచి లేచి కూర్చుంటూ అడిగాడు.

చెప్పలేదామె.

''మూతి ముడుచుక్కూర్చుంటే మనసులోని మాట తెలీదు. అలక మాని అసలు విషయం చెప్పు!'' లాలనగా అడిగాడు.


''ఏంచెప్తే ఏం లాభంలెండి? చెప్పినా ఒకటే చెప్పకపోయినా ఒకటే!'' విసురుగా అంది.

వరదాచార్యులు ఇక రెట్టించలేదు. అటు తిరిగి పడుకున్నాడు. భార్య అసలే కోపంలో ఉంది. ఇప్పుడు లాలనతో పనికాదు. అనునయించేకొద్దీ ఆమెలో పంతం, పట్టుదల మరింత పెరుగుతుంది. మాట్లాడకుండా ఊరుకుంటే మనసు బావున్నప్పుడు విషయమేమిటో తానే చెప్తుంది. అదీ అతని ఆలోచన. ఆలోచనే కాదు, జరిగింది కూడా అదే!

రెండురోజుల అలక అనంతరం సువర్చల తనే దిగి వచ్చింది. నిజంగానే..తను కోపగించుకుని కూర్చుంటే విషయం తనలోనే ఉండిపోతుంది. అప్పుడు తన కోరిక తీరేదారే ఉండదని భయపడింది. అందుకే తన పట్టును తనే ఉపసంహరించుకుని భర్త దగ్గరకి చేరింది. భార్య ప్రవర్తనలోని మార్పు గమనించి ఆమె చెప్పేది వినడానికన్నట్టుగా సిద్ధమయ్యాడు. పైగా అది చాలనట్లు..

''ఏదైనా చెప్పాలనుకుంటున్నావా?'' అన్నాడు భార్యవైపు చూస్తూ.

భర్తలో ఉండే ఆ మంచితనమే ఆమెకి నచ్చేది. అందుకే ''ఊ'' అంది నేల



మాపులు

చూస్తూ.

''ఏవిటో చెప్పు'' అన్నాడు భార్యకి ్యాన్నిస్తున్నట్టు.

అతను భరోసా ఇచ్చినా మనసులో ్నది ఎలా బయటపె ట్టాలో ఆమెకి అర్థం కాలేదు. పదాలు ్లో కదులుతున్నా ప్రారంభించడం చేతకాక సంశయించింది.

''చెప్పు సువర్చలా! ఏం కావాలి? ీర కొనుక్కుందా మనుకుంటు న్నావా?'' ఆమె మనసులోని మాటని ంచినట్టుగా అన్నాడు.

ఆ మాటకి చిరుగులు పడుతున్న నేత చీరవైపు చూసుకుంది. ఆడ వాళ్ళు మాట్లాడ్డానికి సంశయిస్తున్నారు ంటే..ఆ సందిగ్ధం తర్వాత వాళ్ళు అడగబోయేది చీరో నగో అవుతుంద అత నికి తెలిసిన విషయం! కానీ అతని ఊహ తారు

**అగస్త్యప్రగడ హేమంత**

మారు చేస్తూ తల అడ్డంగా తిప్పింది సువర్చల.

''మరి?'' అర్ధోక్తిలో ఆగిపోయాడు.

అప్పుడు పెదవి విప్పింది.

''అయినా ఒకటడుగుతాను. చెప్తారా?'' సూటిగా భర్త కళ్ళలోకి చూస్తూ అడిగింది.

''అడుగు.''

''నాకు ఎప్పట్నుంచో నాంతాడు చేయించుకోవాలనుంది. నా కోరిక తీరుస్తారా?'' అంది.

అతను ఆశ్చర్యపోయాడు. ''ఈ కోరిక హఠాత్తుగా ఇవాళే ఎందుకు గుర్తొచ్చింది?'' అడిగాడు.

''చెరువుకి వెళ్ళినప్పుడు అమ్మలక్కలందరూ

నా నా

ఆరాలూ అడుగుతుంటే రాదా మరి?''

''చెప్పలేకపోయావా! నువ్వు పూజారిగారి కోడలివని.''

''కనుకనే నా కోరిక తీరడం చాలా సులభమట!''

''అని ఎవరన్నారు?''

''మల్లయ్యగారి మనవరాలు.'',

''ఊ ..ధర్మకర్త నీతిపరుడయితే ఆ మాటే

నిజమయ్యేది'' నిట్టూరుస్తూ అన్నాడు.

''అయితే నా కోరిక తీరదా?''

''...అని కాదుకానీ అవకాశాలు తక్కు ''

''ఎందుకని?''

''మనది పెద్ద కుటుంబం కనుక''

''మన కుటుంబం చిన్నదయితే నా కో ు తీరుతాయన్నమాట?''

''అంటే?'' అర్థం కానట్టు అడిగాడు.

చెప్పడానికి కాసేపు తటపటాయించిం క్షణం మౌనం తర్వాత అంది. ''మనం వేరుగా ఉందాం!''

''ఉండి?''

''ఐదూ పదీ వెనకేసుకుందాం.''

''తర్వాత?''

''కావలసినవి కొనుక్కుందాం''

''కావలసినవి అంటే...?''

''నాంతాడూ..నల్లపూసలు..''

భార్య మాటలకి వరదాచార్యులు మం డలేదు. ఆర్థిక ఇబ్బందులూ, అసంతృప్తీ మనిషిలోని స్వార్థపరత్వాన్ని పిస్తాయన్న నిజం తెలుసుకుని గాఢంగా నిట్టూర్చాడు.

''ఒక్కమాట! మనం ఉంటున్నది పల్లె ారు. నమ్ముకున్నది పల్లెటూరి దేవుణ్ణి..నువ్వో పల్లెటూరి పూజారిగారి కో లివి. నీకంటూ ఓ మరిది, పెళ్ళి కాని ఆడపడుచూ, ఇద్దరు పిల్లలూ ఉన్నార మర్చిపోవద్దు.''

''అయితే..ఎప్పటికీ ఎదుగూ బొదు లేకుండా ఇలాగే ఉండిపోవాలా?'' ఉక్రోషంగా అడిగింది.

''మనకి డబ్బులేదు..డబ్బుంటే ఎదగొ సువర్చలా!''

''కాదు..ఎదగడానికి ప్రయత్నిస్తే డబ్ స్తుంది'' ఆవేశంగా అంది. ఆమె ఆవేశం చూసి తనే రాజీకొచ్చాడు వరదాచా ్యులు.

''సరే..ఇప్పుడేమంటావు?''

''మనం వేరు కాపురం పెట్టుకుందాం''

''కుదరదు.''

''ఎందుకు?''

''పట్నం దేవుడికి నిత్యకల్యాణం పచ్చ రణం! పల్లెటూరి దేవుడికి పర్వ దినాల్లోనే పిండివంటలు. మామూలు రోజ ే పస్తులేగా..అందుకు!''

''అంటే..ఇక ఈ జన్మకి నా కోరికలు రవన్నమాట!'' కోపంగా అంది సువర్చల.

''అని నేననలేదు. అయినా నీ వేరుకా రం కోరిక నాంతాడు గురించే కదా! ఇంటికి పెద్దదిక్కు నాన్నగారు. ఆం రతో కూడా నీ మాట చెప్పి నీ విషయం ఆలోచిస్తాను'' అనునయంగా అ డు వరదాచార్యులు.

అతను చెప్పింది ఆమెకి నచ్చకపో యినా గత్యంతరం లేక ఊరుకుంది. ఆ మర్నాడు భోజనాల సమయంలో సువర్చల నాంతాడు కోరికని తండ్రి ముందు పెట్టాడు వరదాచార్యులు. అంతా విన్న గోవిందాచార్యులకి నోట్లో ఉన్న ముద్ద మింగుడు పడడం కష్టమై పొలమారింది. పక్కనే ఉన్న ఇత్తడి చెంబులోని నీళ్ళు ఎత్తిపోసుకుని కాస్త స్థిమితపడి కొడుకు ముఖంలోని చూశారు.

ఆ చూపుల్లో..'మన పరిస్థితి నీకు తెలీదా?'' అన్న ప్రశ్న. ఆ ప్రశ్నకి జవాబు చెప్పలేక తలదించుకున్నాడు వరదాచార్యులు. కొడుకునడిగీ లాభంలేదని కోడల్ని పిలిచారాయన–

''ఏవమ్మా సువర్చలా! వరదుడు చెప్పింది నిజమేనా?'' అంటూ.

''అవును మావయ్యగారూ!'' వంటింటి తలుపు పక్కనుంచే జవాబిచ్చింది.

''ఇప్పుడు నాంతాడుకేవంత ఖంగారొచ్చిందనీ?'' అడిగారాయన.

''పెళ్ళికయినా పేరంటానికయినా ఈ పసుపుతాడుతోనే వెళ్ళాల్సివస్తోంది. అది నాకు చాలా అవమానంగా ఉంటోంది'' రోషంగా అంది.

కోడలు బాధ విని గాఢంగా నిట్టూర్చాడు గోవిందాచార్యులు.

''అయితే..ఓ పని చెయ్యి..'' అన్నంలో గోంగూర పచ్చటి కలుపుతూ అన్నాడు.

''ఏం చెయ్యమంటారు?''

''ఐదు మంగళవారాలపాటు ఆంజనేయస్వామి గుడిలో ఉదయం నుంచీ– సాయంత్రం వరకూ కూర్చో! పొద్దున్న అర్చన సమయంలో ఒకసారి, అపరాహ్న సమయంలో మహానివేదనకి ముందు ఇంకొకసారీ, తిరిగి సాయంత్రం మరోసారి హనుమాన్ చాలీసా చదువు..''

''చదివితే?''

''నీ కోరిక నెరవేరుతుంది.''

''నాకు నాంతాడు చేయించాల్సింది మీరూ మీ అబ్బాయీను. ఆంజనేయ స్వామి కాదు'' విసురుగా అంది.

సువర్చలకి బంగారం మీదున్న కోరిక, మావగార్ని గౌరవించాలన్న విషయం సైతం మర్చిపోయేలా చేసింది. అయినా గోవిందాచార్యులు అవేం పట్టించుకోలేదు. పైగా చిన్నగా నవ్వారు. నవ్వి అన్నారు.

''నేను నా కొడుకూ ఇద్దరమూ ఆ దేవుడి మీద ఆధారపడ్డవాళ్ళం. మాకు ఏమిచ్చినా ఆయనే ఇవ్వాలి. అప్పుడే మేం నీ కోరికలు తీర్చగలం. అందుకే మాతోబాటు నిన్నూ స్వామిని ప్రసన్నం చేసుకోమంటున్నది'' మెల్లగా అన్నారు.


వింటున్న సువర్చలకి ఆయన చెప్పింది నిజమేననిపించింది. అందుకే ఆయన చెప్పిన సలహాని అంగీకరిస్తున్నట్టుగా మౌనంగా ఉండిపోయింది.

★ ★ ★

సువర్చల ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న మంగళవారం వచ్చింది. ఐదింటికల్లా లేచి స్నానాదికాలు, వంట ముగించుకుని గుళ్ళోకి చేరింది. మంటపంలో కూర్చుని 'హనుమాన్ చాలీసా' చదవడం ప్రారంభించింది. ఈ లోపల వరదాచార్యులు స్వామివారికి నిత్యార్చన ముగించాడు.

ఆరుదాటి ఏడయింది. భక్తులెవరూ దర్శనానికి రాలేదు. మెల్లగా ఎనిమిదయింది. తొమ్మిదయింది. అప్పుడొచ్చింది. ఆలయ ధర్మకర్తగారి భార్య! వచ్చి అష్టోత్తరం చేయించమంది. ఆవిడగారికి అగ్గగ్గలాడుతూ పూజ పూర్తిచేశాడు వరదాచార్యులు. మంత్రపుష్పం చదివేటప్పుడూ, పాదుకలు పట్టేటప్పుడూ, రాగి పళ్ళెంలో దక్షిణ 'టింగు' మనిపించిందావిడ.

ఆ శబ్దం సువర్చల చెవులకి మృదుమధురంగా వినిపించింది. ''అసలే ధర్మకర్త పెళ్ళాం! ఆపైన ఒంటినిండుగా నగలు కూడా దిగేసుకుంది కదా! దక్షిణ భారీగానే వేసుంటుంది'' అనుకుంది. పూజ పూర్తయిన తర్వాత ప్రసాదం తీసుకుని ఆవిడ వెళ్ళిపోయింది. అప్పుడు..రాగి



ఓ.ఆర్.ప్రదీప్
చదువు: బి.కాం, అడ్రస్: ఓ.ఆర్.ప్రదీప్, ఇం.నెం 2/62, ఆంజనేయం స్ట్రీట్, కలికిరి, చిత్తూర్ జిల్లా-517234

ఎన్.గోవింద్
చదువు: పదవతరగతి, హాబీలు: పాటలు పాడడం, అడ్రస్: ఎన్.గోవింద్, సన్ ఆఫ్ వెంకటరావు, చెరుకుంపాలెం, జడ్డంగి, రాజవొమ్మంగి, తూర్పుగోదావరి జిల్లా-533436

ఎం.మధు
వయసు: 23సం.లు, హాబీలు: కవితలు రాయడం, అడ్రస్: ఎం.మధు, గుడితివారిపల్లె, పాకాల మండలం, చిత్తూరుజిల్లా-517112

ఎస్.హరికృష్ణ
చదువు: బి.సి.ఎ, వయసు: 20 ..లు, హాబీలు: కవితలు రాయటం, ..డస్: ఎస్.హరికృష్ణ, ఇం.నెం

## హలో ఫ్రెండ్

..-4-314, సుభాష్‌నగర్, కరీంన.. ..-505002

సి.హెచ్.ఎస్.అప్పిరెడ్డి
చదువు: బి.యస్సీ, హాబీలు: ..కృతి ఆరాధన, అడ్రస్: ..హెచ్.ఎస్.అప్పిరెడ్డి, సన్ ఆఫ్ ..రారెడ్డి, చెరుకుంపాలెం, జడ్డంగి, ..జవొమ్మంగి, తూర్పుగోదావరి

డి.చిరంజీవి
వయసు: 23సం.లు, హాబీలు: పుస్తకపఠనం, అడ్రస్: డి.చిరంజీవి, సన్ ఆఫ్ కాంతయ్య, ఇందిరానగర్ 5వ వార్డు, ఇల్లందు, ఖమ్మం జిల్లా-507123

జి.వెంకట్రావ్
చదువు: పదవతరగతి, వయసు: 25సం.లు, హాబీలు: సంగీతం, అడ్రస్: జి.వెంకట్రావ్, కేరాఫ్ న్యూస్టార్ టైలర్స్, కాలేజిరోడ్, ఉయ్యూరు, కృష్ణాజిల్లా-521165

పి.మాధవరెడ్డి
చదువు: పదవతరగతి, వయసు: 15సం.లు, హాబీలు: పుస్తకాలు చదవటం, క్రికెట్, అడ్రస్: పి.మాధవరెడ్డి, ఫ్లాట్‌నెం 10, రాధాకృష్ణ హౌసింగ్ కాలనీ, ఎ.ఎస్.రావునగర్, ఇ.సి.ఐ.ఎల్

బి.శ్రీనివాసరావు
చదువు: బి.యస్సీ, వయసు: 21సం.లు, హాబీలు: కలంస్నేహం, అడ్రస్: బి.శ్రీనివాసరావు, ఫ్లాట్‌నెం-75, ఇందిరానగర్ కాలనీ, శ్రీకాకుళం జిల్లా-532001

కె.టి.సంతోష్
వయసు: 16సం.లు, హాబీలు: టీ.వీ చూడడం, అడ్రస్: కె.టి.సంతోష్, క్వార్టర్ నెం12-5/2, బి.సి.కాలనీ, కైలాసపట్నం, కోటవురట్ల, విశాఖపట్నం-531085

---

పళ్ళెం మంటపంలో పెట్టి పువ్వుల మధ్య ..కుక్కున్న దక్షిణని ఈవలికి తీసాడు
వరదాచార్యులు. తీరాచూస్తే..అందులో ..శ్వవి ఓ పావలాబిళ్ళ..అర్ధరూపాయి
కాసూను.

అవి చూసిన వరదాచార్యుల ముఖ.. ..ో ఏ భావమూ లేదు. ఇదంతా
మామూలే అన్నట్టుగా ఆ రెండు కాస.. ..ా తీసి రొంటిన దోపుకొన్నాడు
కానీ...సువర్చల ముఖమే వెలవెల బోయి.. ..ది.

'అంతా చేసి ఇంతేనా? అయినా అ.. ..నగలున్నాయి. అంత డబ్బుంది.
దేవాలయం భూముల మీదొచ్చే అయివే.. ..తా వాళ్ళే తింటున్నారు. ఓ రెండు
రూపాయలేస్తే ప్రాణం పోతుందా?' మ.. ..లోనే అనుకుంది.

అంతలోనే తనున్నది దేవుడి సన్నిధి.. ..అన్న విషయం గుర్తుకురావడంతో
తన ఆలోచనలకి స్వస్తి చెప్పి చెంపలు వా.. ..ంచుకుంది.

మరో గంట తర్వాత..మరో భూ.. ..మి వచ్చాడు. అతను ప్రతిరోజూ
గుడికి వస్తూనే వుంటాడు. వచ్చి పాద.. ..లు పెట్టించుకుని పళ్ళెంలో ఐదు
రూపాయిల కాయితం వేశాడు. అది చ.. ..సువర్చల కళ్ళు మెరిశాయి.

'కనీసం ఈయనయినా చాలా మం.. ..డు' అనుకుంది.

ఆమె ఆలోచన పూర్తికాకుండానే దో.. ..ళ్లో చిల్లరతో గర్భగుడిలోంచి బయ
టికి వచ్చాడు వరదాచార్యులు.

''ఇదుగోండి రంగయ్యగారూ! ఐదు.. ..రూపాయల చిల్లర!'' అంటూ దాన్ని
ఆయన చేతిలో పోశాడు.

దాన్నందుకుని చిల్లరంతా లెక్కపెట్.. ..సున్నాకా..ఆఖర్న ఓ పావలాకాసు
తీసి పళ్ళెంలో వేసి మరోసారి స్వా.. ..నమస్కరించి వెళ్ళిపోయాడు.
చూస్తున్న సువర్చల తెల్లబోయింది.

''ఐదు నోటు వేసింది చిల్లర కోసమ.. ..'' అనుకుంది.

''ఆయనకీ నాకూ ఇది రోజూ అ.. ..టే!'' సువర్చల భావాల్ని చదివిన
ట్టుగా అన్నాడు వరదాచార్యులు.

ఆ తర్వాత ఇంకెవరూ రాలేదు. పన్నె.. ..డు కావడంతో మహానివేదనం చేసి
గుడి తలుపులు మూసి ఇంటికి వెళ్ళిపో.. ..యాడు వరదాచార్యులు. నియమం
ప్రకారం సువర్చల మాత్రం గుడిలోనే ..డిపోయింది. సాయంత్రం కూడా
తిరిగి అదే తంతు. మంగళవారం అయి.. ..ా ఆరోజు గుడికి నలుగురయిదు
గురు తప్ప ఎక్కువమంది రాలేదు.

''ఈరోజే ఇలా ఉంటే ఇక ఉట్టిరోజ.. ..్లో ఎలా ఉంటుందో?'' అనుకుంది

సువర్చల. సాయంత్రం కూడా 'చాలీసా' చదివి ఇంటికొచ్చింది.

అలాగే మిగిలిన వారాలూ గడిచాయి. ఎట్టకేలకు అనుకున్నవిధంగా ఐదు మంగళవారాలూ పూర్తయ్యాయి. ఆరోజు రాత్రి భర్తకీ, మావగారికీ అన్నం వడ్డిస్తూ అంది సువర్చల..

''నా దీక్ష ఈవేళ్టితో పూర్తయింది'' అని!

భోజనం చేస్తున్న గోవిందాచార్యులు తినడం ఆపి కోడలి ముఖంలోకి చూశారు.

కానీ ఆమె మాత్రం తలొంచుకునే ఉంది.

''దీక్ష పూర్తయిన నాటినుంచీ మరో నలభైరోజుల్లో..'' గోవిందాచార్యులు గారు ఏదో చెప్పబోయారు.

''..నా కోరిక తీరకపోయినా నేను బాధపడను'' ఆయన మాటలకి అడ్డు తగుల్తూ అంది సువర్చల.

ఆ మాటకి చివ్వున తలెత్తి భార్య ముఖంలోకి చూశాడు వరదాచార్యులు.

''అవును మావయ్యాగారూ! ఈమాట మిమ్మల్ని అవమానించడానికి అనడం లేదు. మన పరిస్థితిని అర్థం చేసుకున్నాకే అంటున్నాను. మనం ఆశ్రయించింది పల్లెటూరి దేవుణ్ణే అయినా, పరోక్షంగా ఆ దేవుడే అక్కర్లేని పల్లెటూరి ప్రజల్ని, పర్వదినాల్లో తప్ప గుడి మొహం చూడని పామరజనాన్ని పాప భీతి కూడా లేకుండా దేవుడి సొమ్ము తింటున్న కామందుల్ని.. ఈ ఐదు వారాల్లోనూ తెలుసుకున్నాను.

అయినా నేను బాధపడట్లేదు. మనకి అండగా ఉన్నది పర్వదినాల్లో మాత్రమే పిండివంటలు తినే దేవుడే అయినా, మామూలు రోజుల్లో పస్తులనేవి మనకి తెలియకుండా ఉంచుతున్నాడు. ఈ దేవుడు నాకు నాంతాడు ఇవ్వలేకపోవచ్చు! కానీ కడుపుకింత తిండి పెడుతున్నాడు. అందుకు నేను సంతోషిస్తున్నాను.

ఓ పక్క కడుపు కాలుతున్నా మెళ్ళో నగలు మెరవాలనుకునేంత కర్కోటకురాలిని కాను నేను. అందుకే..నాకు నాంతాడూ వద్దు! నగలూ వద్దు. మీరిద్దరూ ఇలా క్షేమంగా ఉంటే అంతే చాలు!'' గద్గదమౌతున్న స్వరంతో చెప్పేసి కన్నీళ్ళు దాచుకోవడానికన్నట్టు వంటింట్లోకి వెళ్ళిపోయింది సువర్చల.

కోడలి కోరిక తీర్చలేకపోయినందుకు నిస్సహాయంగా నిట్టూర్చడం మినహా మరేమీ చెయ్యలేకపోయారు గోవిందాచార్యులుగారు.

★